Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 47] AMARAVATI, FRIDAY, 13th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 13th December, 2019.

## L. A. BILL No. 47 of 2019.

**A BILL FURTHER TO AMEND THE INDIAN PENAL CODE AND THE CODE OF CRIMINAL PROCEDURE, 1973 IN THEIR APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be, it enacted by the Legislature of State of Andhra Pradesh in the Seventieth year of Republic of India as follows:

### CHAPTER I
### PRELIMINARY

1. (1) This Act may be called the "Andhra Pradesh Disha Act - Criminal Law (Andhra Pradesh Amendment) Act, 2019" Short title, extent and Commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may by notification, in the Andhra Pradesh Gazette, appoint.

## CHAPTER II
## AMENDMENTS TO THE INDIAN PENAL CODE, 1860

Central Act 45 of 1860

2. In the Indian penal Code, 1860,-

Addition of new sections 354E,354F and 354G

After section 354D, the following sections shall be added, namely,-

**"354E - Harassment of Woman:**

(i) Whoever annoys or causes distress, a sense of danger or alarm, intimidation, fear, insult, shame or embarrassment to a woman by any act, deeds or words including:

(a) by abusing or causing or threatening to cause hurt;

(b) by seeking to establish contact by personally approaching or contacting a woman by telephone, email, social media platforms or in or through any other digital mode;

(c) by sending any unwanted or offensive communication in any form;

(d) by using social media or electronic media in any form to defame or cause disrepute to a woman; or

(ii) Whoever forces or compels any womarj to respond to any romantic overtures by threatening to cause hurt or danger of any kind if such romantic overtures are not reciprocated; shall be punishable on first conviction with imprisonment for a term which may extend to two years, and shall also be liable to fine upto Rs. 1 (one) lakh; and be punished on a second or subsequent conviction, with imprisonment for a term which may extend to four years, and shall also be liable to fine upto Rs.5 (five) lakhs.

**Explanation:** For the purposes of the above sub-section "romantic overtures" shall mean unwelcome advances or proposals made repeatedly either in person or through any form of communication including electronic form, digital media or social media, to a woman despite a clear indication of disinterest by such woman."

**354 F : Sexual Assault on Children:**

(1) Whoever, with sexual intent touches the vagina, penis, anus or breast of the child or makes the child touch the vagina, penis or anus or breast of such person or any other person, or does any other act with sexual intent which involves physical contact without penetration is said to commit sexual assault.

(2) Whoever, commits sexual assault, shall be punished with imprisonment of either description for a term which shall be not less than ten years but which may extend to fourteen years, and shall also be liable to fine.".

**354 G: Aggravated Sexual Assault on Children:**

(1) (a) Whoever, being a police officer, commits sexual assault on a child-

(i) within the limits of the police station or premises where he is appointed; or

(ii) in the premises of any station house whether or not situated in the police station to which he is appointed; or

(iii) in the course of his duties or otherwise; or

(iv) where he is known as, or identified as a police officer; or

(b) whoever, being a member of the armed forces or security forces, commits sexual assault on a child—

(i) within the limits of the area to which the person is deployed; or

(ii) in any areas under the command of the security or armed forces; or

(iii) in the course of his duties or otherwise; or

(iv) where he is known or identified as a member of the security or armed forces; or

(c) whoever being a public servant commits sexual assault on a child; or

(d) whoever being on the management or on the staff of a jail, or remand home or protection home or observation home, or other place of custody or care and protection established by or under any law for the time being in force commits sexual assault on a child being inmate of such jail or remand home or protection home or observation home or other place of custody or care and protection; or

(e) whoever being on the management or staff of a hospital, whether Government or private, commits sexual assault on a child in that hospital; or

(f) whoever being on the management or staff of an educational institution or religious institution, commits sexual assault on a child in that institution; or

(g) whoever commits gang sexual assault on a child.

*Explanation.*— when a child is subjected to sexual assault by one or more persons of a group in furtherance of their common intention, each of such persons shall be deemed to have committed gang sexual assault within the meaning of this clause and each of such person shall be liable for that act in the same manner as if it were done by him alone; or

(h) whoever commits sexual assault on a child using deadly weapons, fire, heated substance or corrosive substance; or

(i) whoever commits sexual assault causing grievous hurt or causing

bodily harm and injury or injury to the sexual organs of the child; or

(j) whoever commits sexual assault on a child, which-

(i) physically incapacitates the child or causes the child to become mentally ill as defined under clause (1) of section 2 of the Mental Health Care Act, 2017 or causes impairment of any kind so as to render the child unable to perform regular tasks, temporarily or permanentl; or

(ii) inflicts the child with Human Immunodeficiency Virus or any other life threatening disease or infection which may either temporarily or permanently impair the child by rendering him physically incapacitated, or mentally ill to perform regular tasks; or

(k) whoever, taking advantage of a child mental or physical disability, commits sexual assault on the child; or

(1) whoever commits sexual assault on the child more than once or repeatedly; or

(m) whoever commits sexual assault on a child below twelve years; or

(n) whoever, being a relative of the child through blood or adoption or marriage or guardianship or in foster care, or having domestic relationship with a parent of the child, or who is living in the same or shared household with the child, commits sexual assault on such child; or

(o) whoever, being in the ownership or management or staff, of any institution providing services to the child, commits sexual assault on the child in such institution; or

(p) whoever, being in a position of trust or authority of a child, commits sexual assault on the child in an institution or home of the child or anywhere else; or

(q) whoever commits sexual assault on a child knowing the child is pregnant; or

(r) whoever commits sexual assault on a child and attempts to murder the child; or

(s) whoever commits sexual assault on a child in the course of [ communal or sectarian violence or during any natural calamity or in any similar situations]; or

(t) whoever commits sexual assault on a child and who has been previously convicted of having committed any offence under this Act or any sexual offence punishable under any other law for the time being in force; or

(u) whoever commits sexual assault on a child and makes the child to strip or parade naked in public; or

(v) whoever persuades, induces, entices or coerces a child to get

administered or administers or direct anyone to administer, help in getting administered any drug or hormone or any chemical substance, to a child with the intent that such child attains early sexual maturity; is said to commit aggravated sexual assault.

(2) Whoever, commits aggravated sexual assault, shall be punished with imprisonment of either description for a term which shall be not less than fourteen years but which may extend to life imprisonment, and shall also be liable to fine."

(i) In Section 376,- Amendment of section 376.

(a) In sub-section (1), after the words, "extend to", the words, "death or", shall be inserted.

(b) in sub-section (2), after the words, "extend to", the words, "or death", shall be inserted.

(c) in sub-section (3), after the words, "extend to", the words, "or death", shall be inserted.

(ii) In Section 376 D, after the words, "extend to", the words, "or death", shall be inserted. Amendment of section 376D.

(iii) In Section 376 DA, after the words, "punished with", the words, "death or", shall be inserted. Amendment of section 376DA.

(iv) in section 376 E, the following proviso shall be added, namely-

Provided that whoever commits offences under sections 354 F, 354 G, 376, 376 A, 376 AB, 376D, 376 DA, 376 DB or 376 E of the Indian Penal Code, which have the characteristic of being heinous in nature and where adequate conclusive evidence is there and the circumstances warrant exemplary punishment, he shall be punished with death.

## CHAPTER III

## AMENDMENTS TO THE CODE OF CRIMINAL PROCEDURE, 1973

(i) in section 39, in sub-section (1), after clause (va), the following clause shall be inserted- Amendment of section 39.

"(vb) Sections 375 to 376E, both inclusive (that is to say, offences wrhich are sexual in nature).".

(ii) in section 173, after sub-section (1A), the following sub-section shall be added namely,- Amendment of section 173

"(1B) In relation to offences under Sections 354F, 354G, 376, 376A, 376AB,376D, 376DA, 376DB or 376E of the Indian Penal Code; offences which have the characteristic of being heinous in nature and where adequate conclusive evidence is there, the investigation shall be completed within a period of seven working days from the date on w'hich the information was recorded by the officer-in-charge of the police station."

Amendment of section 309.

(iii) in section 309, after sub-section (1), the following sub-section shall be added namely,-

"(1 A) When the charge sheet is filed under section 173 (IB), the inquiry or trial shall be completed within a period of fourteen working days from the date of filing of the charge sheet."

Amendment of section 374

(iv) in section 374, for sub-section (4), ,the following shall be substituted, namely,-

45 of 1860

"(4) When an appeal has been filed against a sentence passed under section 376B or section 376C of the Indian Penal Code, the appeal shall be disposed of within a period of six months from the date of filing of such appeal and when such appeal has been filed against a sentence passed underSections 376, 376A. 376AB, 376D, 376DA, 376DB or 376E of the Indian Penal Code, the appeal shall, be disposed of within a period of forty five days from the date of filing of such appeal.".

Amendment of section 377

(v) in section 377, for sub-section (4), the following shall be substituted, namely,-

45 of 1860

"(4) When an appeal has been filed against a sentence passed under section 376B or section376C of the Indian Penal Code, the appeal shall be disposed of within a period of six months from the date of filing of such appeal and when such appeal has been filed against a sentence passed underSections 376, 376A, 376AB, 376D, 376DA, 376DB or 376E of the Indian Penal Code, the appeal shall, be disposed of within a period of forty five days from the date of filing of such appeal.".

Amendment of First Schedule.

(vi) In the First Schedule to the Code of Criminal Procedure, under the heading "I-OFFENCES UNDER THE INDIAN PENAL CODE",-

(a) After section 354D, the following sections with corresponding entries, shall be inserted, namely:-

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 354E | Harassment of Woman | shall be punishable on first conviction with imprisonment for a term which may extend to two years, and shall also be liable to fine upto Rs.1 (one) lakh; and be punished on a second or subsequent conviction, with imprisonment for a term which may extend to four years, and shall also be liable to fine upto Rs. 5 (five) lakhs | Cognizable | Non-Bailable | Court of Session |
| 354F | Sexual Assault on Children | shall be punished with imprisonment of either description for a term which shall be not less than five years but which may extend to seven years, and shall also be liable to fine | Cognizable | Non-Bailable | Court of Session |
| 354G | Aggravated Sexual Assault on Children | Shall be punished with imprisonment of either description for a term which shall be not less than fourteen years but which may extend to life imprisonment, and shall also be liable to fine | Cognizable | Non-Bailable | Court of Session |

(b) For the entries relating to sections 376,376D and 376DA,the following entries shall be substituted, namely:-

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 376 | Rape | Rigorous imprisonment shall not be less than ten years, but which may extend to imprisonment for life or with death and shall also be liable to fine | Cognizable | Non-Bailable | Court of Session |
| | Rape by a police officer or a public servant or member of armed forces or a person being on the management or on the staff of a jail, remand home or other place of custody or women's or children's institution or by a person on the management or on the staff of a hospital, and rape committed by a person in a position of trust or authority towards the person raped or by a near relative of the person raped. | Rigorous imprisonment of not less than 10 years but which may extend to imprisonment for life which shall mean the remainder of that person's natural life or with death and with fine. | Cognizable | Non-Bailable | Court of Session |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | Persons committing offence of rape on a woman under sixteen years of age. | Rigorous imprisonment for a term which shall not be less than 20 years but which may extend to imprisonment for life, which shall mean imprisonment for the remainder of that person's natural life or with death and with fine. | Cognizable | Non-Bailable | Court of Session |
| 376D | Gang Rape | Rigorous imprisonment for not less than 20 years but which may extend to imprisonment for life which shall mean imprisonment for the remainder of that person's natural life or with death and with fine | Cognizable | Non-Bailable | Court of Session |
| 376DA | Gang rape on a woman under sixteen years of age. | imprisonment for life, which shall mean imprisonment for the remainder of that person's natural life, or with death and with fine | Cognizable | Non-Bailable | Court of Session |

## STATEMENT OF OBJECTS AND REASONS

- The Offences against women, especially sexual offences have increased many fold. The perpetrators continue their inhuman act on innocent and helpless women and children, inspite of changes in Law.

- In order to effectively Control the sexual offences against women, it is necessary to complete the investigation and the trial of those cases within a time frame, which may deter the perpetrators from committing such heinous offences against women and children. Stringent punishment, including death penalty, need to be prescribed.

- Recently, such inhuman act has taken place in the State of Telangana, in which a woman "Disha" was subjected to inhuman act of gang rape and killed. These circumstances require immediate amendment to the existing laws, i.e., the Code of Criminal Procedure, 1973 and Indian Penal Code 1860.

- In this context the Government of Andhra Pradesh felt it necessary that such cases shall be investigated and tried expeditiously with provisions for death penalty and it needs amendment of criminal law in this regard.

- Accordingly, the Government have decided to amend certain sections to the above Acts, suitably.

- The Bill seeks to give effect to the above decisions.

**MEKATHOTI SUCHARITA**
Minister for Home & Disaster Management

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (3) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**MEKATHOTI SUCHARITA**
Minister for Home & Disaster Management

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Criminal Laws (Andhra Pradesh Amendment) (Disha) Bill, 2019, after it is passed by the State Legislature, may be reserved by the Governor for consideration and assent of the President under article 254(2) of the Constitution of India.

**MEKATHOTI SUCHARITA**
Minister for Home & Disaster Management

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 13వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 47వ శాసనసభ బిల్లు

**భారత శిక్షాస్మృతి మరియు క్రిమినల్ ప్రక్రియాస్మృతి, 1973లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ దిశ చట్టము-క్రిమినల్ శాసనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

### అధ్యాయము - II

### భారత శిక్షాస్మృతి, 1860కి సవరణలు

2. భారత శిక్షాస్మృతి, 1860లో,- 1860లో 45వ కేంద్ర చట్టము.

354డి పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదములను చేర్చవలెను, అవేవనగా,-

"354ఇ- మహిళను వేధించుట: ఎవరైనా,- 354ఇ, 354ఎఫ్, మరియు 354జి అను కొత్త పరిచ్ఛేదములను చేర్చుట.

(i) మహిళను ఏదేని చర్య, పనులు లేదా మాటల ద్వారా చికాకుపరచు లేదా భయము కలిగించి ప్రమాదము కలుగజేతునని లేదా భయకంపితముచేయు, బెదిరించు, అవమానపరచు, సిగ్గుపరచు, ఆలింగనం చేసుకొను వారెవరైననూ;

(ఎ) దుర్భాషలాడుట లేదా హానికలిగించుట లేదా హాని కలిగింతునని బెదిరించుట;

(బి) వ్యక్తిగతముగా చేరువగుట లేదా టెలిఫోను, ఇ-మెయిల్, సామాజిక మాధ్యమ వేదికలు లేదా ఏదేని ఇతర డిజిటల్ విధానములో లేదా దాని ద్వారా ఒక మహిళను సంప్రదించుట ద్వారా పరిచయమును ఏర్పరచుకొనుటకు ఉద్దేశించుట;

(సి) ఏదేని ప్రరూపములో ఏదేని అవాంఛితమైన లేదా అప్రియమైన సందేశమును పంపించుట;

(డి) ఏదేని ప్రరూపములో సామాజిక మాధ్యమాలు లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాలను ఉపయోగించుట ద్వారా ఒక మహిళకు అపకీర్తిని కలిగించుట లేదా అపఖ్యాతి పాలుచేయుట; లేదా

(ii) ఏవేని శృంగార కోరికలకు స్పందించుమని ఒత్తిడి చేయుట లేదా బలవంతము చేయుట, అట్లు స్పందించనియెడల ఏదేని హాని లేదా ప్రమాదము కలుగజేతునని బెదిరించుటతో సహా ఏదేని చర్య, చేతలు లేదా మాటల ద్వారా ఒక మహిళను చికాకుపరచు లేదా ఆపద, ప్రమాదం లేదా దిగులు, భావన, బెదిరింపు, అవమానం, సిగ్గు లేదా కలవరపాటును కలుగజేయు వారెవరైనా మొదటి దోషస్థాపనమునకు రెండు సంవత్సరముల దాకా పొడిగించదగు కారావాసముతో శిక్షింపబడవలెను మరియు ఒక లక్ష రూపాయల వరకు ఉండదగు జరిమానాకు కూడా పాత్రుడగును మరియు రెండవ లేదా తదుపరి దోషస్థాపనకు నాలుగు సంవత్సరముల దాకా పొడిగించదగు కారావాసముతో శిక్షింపబడవలెను మరియు ఐదు లక్షల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

విశదీకరణ : పై ఉప-పరిచ్ఛేదమునకు సంబంధించినంతవరకు "శృంగార కోరికలు" అనగా ఒక మహిళ తన నిరాసక్తను స్పష్టముగా తెలియజేసినప్పటికీ, ఎలక్ట్రానిక్ ప్రరూపము, డిజిటల్ మాధ్యమాలు లేదా సామాజిక మాధ్యమాలతో సహా వ్యక్తిగతముగా లేక ఏదేని సమాచార ప్రరూపములో అనుచితమైన లైంగిక సంబంధాలను కలిగివుండడానికి అనేకసార్లు చేసిన ప్రయత్నములు లేదా ప్రతిపాదనలు అని అర్థము."

**354 ఎఫ్: బాలలపై లైంగిక దాడి:**

(1) లైంగిక వాంఛతో బాలిక/బాలుని యొక్క జననాంగము, పురుషాంగము, గుదము లేదా రొమ్మును తాకిన వ్యక్తి లేదా అట్టి వ్యక్తి లేదా ఎవరేని ఇతర వ్యక్తి యొక్క జననేంద్రియము, పురుషాంగము, గుదము లేదా రొమ్మును బాలిక/బాలుడు తాకునట్లు చేయువ్యక్తి లేదా పురుషాంగం ప్రవేశము లేకుండా లైంగిక వాంఛతో శారీరక సంబంధమును కలిగివున్న ఏదేని ఇతర చర్యకు పాల్పడిన అట్టి వ్యక్తి లైంగిక దాడికి పాల్పడినట్లుగా పేర్కొనబడుతుంది.

(2) లైంగిక దాడికి పాల్పడిన ఎవరైనా వ్యక్తి పది సంవత్సరములకు తక్కువ కాకుండా పద్నాలుగు సంవత్సరముల దాకా పొడిగించదగు కారావాసముతో శిక్షింపబడవలెను మరియు జరిమానాకు కూడా పాత్రుడగును.".

**354 జి: బాలలపై మరింత అధికంగా లైంగిక దాడి చేయుట:**

(1) (ఎ) పోలీసు అధికారి అయివుండి బాలలపై లైంగికదాడి చేయు వారెవరైనను-

(i) పోలీసుస్టేషన్ హద్దుల లోపల లేదా ఆయన నియమించబడిన ఆవరణ లోపల; లేదా

(ii) ఆయన నియమించబడిన పోలీసు స్టేషన్‌లోని లేదా అందులోలేని ఏదేని స్టేషను హౌసు యొక్క ఆవరణలలో; లేదా

(iii) ఆయన విధి నిర్వహణలో ఉన్నపుడు లేదా ఇతర సమయములలో; లేదా

(iv) పోలీసు అధికారిగా ఆయనకు తెలిసినపుడు లేదా గుర్తించబడినపుడు; లేదా

(బి) సాయుధ బలగములు లేదా భద్రత బలగముల సభ్యుడుగా ఉన్న వారెవరైనను బాలికపై లైంగికదాడి జరిపినపుడు--

(i) ఆ వ్యక్తి మోహరించబడిన ప్రాంతపు హద్దుల లోపల; లేదా

(ii) భద్రత లేదా సాయుధ బలగముల అదుపు క్రింద ఏవేని ప్రాంతములలో; లేదా

(iii) ఆయన విధి నిర్వహణలో ఉన్నప్పుడు లేదా ఇతర సమయములో; లేదా

(iv) భద్రత లేదా సాయుధ బలగముల సభ్యుడుగా తెలిసిన లేదా గుర్తించబడినపుడు; లేదా

(సి) పబ్లికు సేవకుడుగా ఉంటూ బాలికపై లైంగికదాడి జరిపిన వారెవరైనను; లేదా

(డి) కారావాసం లేదా రిమాండు హోమ్ లేదా రక్షణ గృహం లేదా అబ్జర్వేషన్ హోమ్ లేదా ప్రస్తుతము అమలునందున్న ఏదేని శాసనము క్రింద లేదా ఏర్పాటు చేయబడిన అభిరక్షణ లేదా రక్షణ యొక్క ఏదేని ఇతర స్థలములో, అయాచోట్ల నివసిస్తున్న బాలికపై లైంగిక దాడి జరిపినపుడు; లేదా

(ఇ) ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రి యొక్క యాజమాన్య లేదా సిబ్బందిగా ఉంటూ ఆ ఆసుపత్రిలోని బాలికపై లైంగికదాడి జరిపిన వారెవరైననూ; లేదా

(ఎఫ్) విద్యాసంస్థ లేదా మత సంబంధమైన సంస్థ యొక్క యజమాన్య లేదా సిబ్బందిగా ఉంటూ, ఆ సంస్థలోని బాలికపై లైంగిక దాడి జరిపిన వారెవరైననూ, లేదా

(జి) బాలికపై సామూహికంగా లైంగిక దాడి జరిపిన వారెవరైననూ.

**విశదీకరణ :** తమ ఉమ్మడి ఉద్దేశంతో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒక బాలికపై లైంగిక దాడి చేసినపుడు, అట్టి ప్రతి వ్యక్తి, ఈ ఖండము యొక్క అర్థము లోపల సామూహిక లైంగిక దాడి జరిపినట్లు భావించబడి మరియు ఆయన ఒక్కరి చేతనే సదరు దాడి జరుపబడినట్లుగానే, అదే రీతిలో ఆ చర్యకు అట్టి ప్రతివ్యక్తి బాధ్యుడైనట్లు భావించవలెను; లేదా

(హెచ్) మారణాయుధములు, అగ్ని, బాగా వేడిచేసిన పదార్థము లేదా హరించివేయు పదార్థమును ఉపయోగిస్తూ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వారెవరైననూ; లేదా

(ఐ) దారుణమైన గాయం లేదా శారీరకహాని మరియు బాలిక యొక్క లైంగిక అవయవములకు గాయం కలుగజేస్తూ లైంగిక దాడి జరిపిన వారెవరైననూ; లేదా

(జె) ఈ క్రింది విధముగా ఒక బాలికపై లైంగిక దాడి జరుపు వారెవరైననూ,-

(i) బాలికను శారీరకంగా అశక్తురాలినిగా లేదా మానసిక ఆరోగ్య రక్షణ చట్టము, 2017 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎల్) క్రింద నిర్వచించబడినట్లుగా మానసిక అనారోగ్యమునకు గురిచేసిన లేదా తాత్కాలికంగా లేదా శాశ్వతంగా తన రోజువారీ పనులు చేసుకొనలేని విధంగా బాలికను ఏదేని విధంగా హింసించిన; లేదా

(ii) మానవ శరీరంలో ఇమినో డిఫిషియన్సీ వైరస్‌తో లేదా ఏదేని ఇతర విధంగా జీవితాన్ని భయపెట్టే వ్యాధి లేదా అంటు వ్యాధితో ఆ బాలిక తాత్కాలికంగా లేదా శాశ్వతంగా, భౌతికంగా లేదా మానసికంగా బలహీనపడే రీతిలో అశక్తురాలినిగా చేస్తూ తన రోజువారీ పనులు చేసుకొనలేని విధముగా చేస్తూ; లేదా

(కె) బాలిక యొక్క మానసిక లేదా శారీరక అశక్తతను స్వార్థంతో ఆమెపై లైంగిక దాడి జరుపు వారెవరైననూ; లేదా

(ఎల్) బాలికపై ఒకసారికంటే ఎక్కువ పర్యాయములు లేదా పదేపదే లైంగిక దాడి జరిపిన వారెవరైననూ; లేదా

(ఎమ్) పన్నెండు సంవత్సరములకు తక్కువ వయస్సుగల బాలికపై లైంగిక దాడి జరుపు వారెవరైననూ; లేదా

(ఎన్) రక్త సంబంధము లేదా దత్తత లేదా వివాహం లేదా సంరక్షణ బాధ్యత లేదా ఫాస్టర్ సంరక్షణ లేదా బాలిక యొక్క తల్లిదండ్రుల బంధుత్వముతో లేదా అదే గృహంలో లేదా వాటాలో నివసించే బాలికపై లైంగిక దాడి జరుపు వారెవరైననూ; లేదా

(ఓ) బాలికకు సేవలు అందించు ఏదేని సంస్థ యొక్క యాజమాన్యము లేదా సిబ్బందిగా ఉంటూ, అట్టి సంస్థలో నివాసముంటున్న బాలికపై లైంగిక దాడి జరుపు వారెవరైననూ; లేదా

(పి) బాలికకు నమ్మకము లేదా ప్రాధికారముతో, సంస్థ లేదా హోమ్ లేదా ఏదేని ఇతర స్థలములో ఆ బాలికపై లైంగిక దాడి జరుపు వారెవరైననూ; లేదా

(క్యూ) బాలిక గర్భవతి అని తెలిసియుండియు ఆమెపై లైంగిక దాడి జరుపువారెవరైననూ; లేదా

(ఆర్) బాలికపై లైంగిక దాడి మరియు బాలికపై హత్యాయత్నం చేసిన వారెవరైననూ; లేదా

(ఎస్) (మత లేదా తెగల హింస లేదా, ఏదైనా జాతీయ విపత్తు సందర్భంగా లేదా వీటిని పోలిన ఏవైనా పరిస్థితులు) సందర్భముగా బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వారెవరైననూ; లేదా

(టి) బాలికపై లైంగిక దాడికి పాల్పడి మరియు ఈ చట్టము క్రింద ఏదైనా నేరానికి పాల్పడి గతంలో శిక్షించబడినవారు లేదా ఆయా సమయాలలో అమలులో ఉన్న ఏదైనా ఇతర శాసనము క్రింద శిక్షింపబడదగిన ఏదైనా లైంగిక నేరానికి పాల్పడిన వారెవరైననూ; లేదా

(యు) బాలికపై లైంగికదాడికి పాల్పడి మరియు బాలికను వివస్త్రనుచేసి లేదా బహిరంగంగా నగ్నంగా ఊరేగించిన వారెవరైననూ; లేదా

(వి) ఒక బాలికకు ఎవరైనా నచ్చచెప్పి, ప్రేరేపించి, ఆశచూపి లేదా బలప్రయోగంచేసి లోబరుచుకొని లేదా లోబరుచుకుంటూ లేదా ఎవరినైననూ లొంగిపోవాలని ఆదేశించడం, ఒక బాలికకు ఏదైనా డ్రగ్ లేదా హార్మోన్ లేదా ఏదైనా రసాయన పదార్థం ఇచ్చి లోబరుచుకోవడంలో సహాయం తీసుకొని సదరు బాలికకు ముందస్తుగా రజస్వల అయ్యే విధంగా చేయడం తీవ్రమైన లైంగిక నేరానికి పాల్పడినట్లుగా భావించవచ్చును.

(2) తీవ్రమైన లైంగిక దాడికి పాల్పడిన వారిని ఎవరినైనను పద్నాలుగు సంవత్సరములకు తక్కువకాని కాలానికి కారావాసముతో దానిని జీవిత ఖైదుగా పొడిగించగల కారావాస శిక్షతో శిక్షింపబడదగి మరియు జరిమానా కూడా విధించడమవుతుంది."

(i) 376వ పరిచ్ఛేదములో,- 376వ పరిచ్ఛేదమునకు సవరణ.

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో గల, "కు విస్తరించగల" అను పదముల తరువాత "మరణము లేదా" అను పదములను చొప్పించవలెను.

(బి) ఉప-పరిచ్ఛేదము (2)లో గల "కు విస్తరించగల" అను పదముల తరువాత "లేదా మరణము" అను పదములను చొప్పించవలెను.

(సి) ఉప-పరిచ్ఛేదము (3)లో గల "కు విస్తరించగల" అను పదముల తరువాత "లేదా మరణము" అను పదములను చొప్పించవలెను.

(ii) 376డి పరిచ్ఛేదములోని "కు విస్తరించగల" అను పదముల తరువాత "లేదా మరణము" అను పదములను చొప్పించవలెను. 376డి పరిచ్ఛేదమునకు సవరణ.

(iii) 376డిఎ పరిచ్ఛేదములో "తో శిక్షించబడి" అను పదముల తరువాత "మరణము లేదా" అను పదములను చొప్పించవలెను.

(iv) 376ఇ పరిచ్ఛేదములో ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"భారత శిక్షాస్మృతిలోని 354ఎఫ్, 354జి, 376, 376ఎ, 376ఎబి, 376డి, 376డిఎ, 376డిబి లేదా 376ఇ పరిచ్ఛేదముల క్రింద నేరములు జరిగిన సందర్భంలో అట్టి నేరములు అతి క్రూర స్వభావ లక్షణాలను కలిగివుండి, తగిన నిర్ణయాత్మకమైన సాక్ష్యము ఉండి గుణపాఠము నేర్పే ధ్రువీకరించే శిక్ష మరణదండన శిక్షగా ఉండవలెను".

## అధ్యాయము - III

## క్రిమినల్ ప్రక్రియాస్మృతి, 1973కి సవరణలు

(i) 39వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (విఎ) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను. 39వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(విబి) పరిచ్ఛేదములు 375 నుండి 376ఇ వరకు, రెండూ కలుపుకొని (అంటే, లైంగిక స్వభావమున్న అపరాధములు).".

(ii) 173వ పరిచ్ఛేదములో, ఉప-పరిచ్ఛేదము (1ఎ) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,- 173వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(1బి) అతి క్రూర స్వభావ లక్షణాలు ఉన్న అపరాధములు మరియు తగిన నిర్ణయాత్మకమైన సాక్ష్యము ఉండి భారత శిక్షాస్మృతిలోని 354ఎఫ్, 354జి, 376, 376ఎ, 376ఎబి, 376డి, 376డిఎ, 376డిబి లేదా 376ఇ పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు సంబంధించి పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అధికారి సమాచారాన్ని రికార్డుచేసిన తేదీ నుండి ఏడు పనిదినముల కాలావధిలోపు దర్యాప్తు పూర్తి చేయబడవలెను."

(iii) 309వ పరిచ్ఛేదములో ఉపపరిచ్ఛేదము (1) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,- 309వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(1ఎ) 173 (1బి) పరిచ్ఛేదము క్రింద ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసినపుడు, ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన తేదీ నుండి పద్నాలుగు పనిదినముల కాలావధి లోపు దర్యాప్తు లేదా విచారణ పూర్తి చేయబడవలెను."

374వ పరిచ్ఛేదమునకు సవరణ.

(iv) 374వ పరిచ్ఛేదములో, ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానికి ఉంచవలెను, అది ఏదనగా,-

"(4) భారత శిక్షాస్మృతిలోని 376బి పరిచ్ఛేదము లేదా 376సి పరిచ్ఛేదము క్రింద ఇచ్చిన తీర్పుపై ఒక అపీలు దాఖలైనపుడు, అట్టి అపీలు దాఖలైన తేదీ నుండి ఆరు నెలల కాలావధిలోపు ఆ అపీలు పరిష్కరింపబడవలెను మరియు భారత శిక్షాస్మృతిలోని 376, 376ఎ, 376ఎబి, 376డి, 376డిఎ, 376డిబి లేదా 376ఇ పరిచ్ఛేదముల క్రింద ఇచ్చిన తీర్పుపై సదరు అపీలు దాఖలైనపుడు, అట్టి అపీలు దాఖలైన తేదీ నుండి మూడు నెలల కాలావధిలోపు ఆ అపీలు పరిష్కరింపబడవలెను.".

1860లో 45వది.

377వ పరిచ్ఛేదమునకు సవరణ.

(v) 377వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అది ఏదనగా,-

"(4) భారత శిక్షాస్మృతిలోని 376బి పరిచ్ఛేదము లేదా 376సి పరిచ్ఛేదము క్రింద వేసిన శిక్షపై ఒక అపీలు దాఖలు చేయబడినపుడు, అట్టి అపీలు దాఖలు చేయబడిన తేదీనుండి ఆరు నెలల కాలావధిలోగా దానిని పరిష్కరించవలెను మరియు భారత శిక్షాస్మృతిలోని 376, 376ఎ, 376ఎబి, 376డి, 376డిఎ, 376డిబి లేదా 376ఇ పరిచ్ఛేదముల క్రింద వేసిన శిక్షపై దాఖలు చేయబడిన అపీలును అది దాఖలు చేయబడిన తేదీనుండి మూడునెలల కాలావధిలోగా దానిని పరిష్కరించవలెను.".

1860లో 45వది.

మొదటి అనుసూచికి సవరణ.

(vi) క్రిమినలు ప్రక్రియాస్మృతిలోని మొదటి అనుసూచిలో "I-భారత శిక్షాస్మృతి క్రింద అపరాధములు," శీర్షిక క్రింద,-

(ఎ) 354డి పరిచ్ఛేదము తరువాత తదనుగుణమైన సమోదులతో ఈ క్రింది పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా:-

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 354ఇ | మహిళలపై వేధింపు | మొదటి దోషస్థాపనపై రెండు సంవత్సరముల వరకు పొడిగించదగు కాలానికి కారావాసముతో శిక్షింపబడవలెను మరియు ఒక లక్ష వరకు ఉండగల జరిమానాతో కూడా శిక్షింపబడదగి యుండవలెను; మరియు రెండవ లేదా దరిమిలా దోషస్థాపనకు నాలుగు సంవత్సరముల వరకు పొడిగించదగు కారావాసముతోను ఐదు లక్షల వరకు ఉండగల జరిమానాతో కూడా శిక్షింపబడదగి ఉండవలెను. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |
| 354ఎఫ్ | బాలలపై లైంగిక దాడి | ఐదు సంవత్సరములకు తక్కువగాని, అయితే ఏడు సంవత్సరముల వరకు పొడిగించదగు కాలానికి కారావాసముతో శిక్షింపబడవలెను మరియు జరిమానాకు కూడా పాత్రుడు అగును. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |
| 354జి | బాలలపై మరింత అధికంగా లైంగిక దాడి | పదునాలుగు సంవత్సరములకు తక్కువగాని అయితే జీవితకాల కారావాస శిక్షతోను శిక్షించబడదగి ఉండవలెను మరియు జరిమానాకు కూడా పాత్రుడగును. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |

(బి) 376, 376డి మరియు 376డిఎ పరిచ్ఛేదములకు సంబంధించిన సమోదులకు బదులుగా, ఈ క్రింది సమోదులను ఉంచవలెను, అవేవనగా:-

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 376 | మానభంగము | పది సంవత్సరములకు తక్కువగాని కఠిన కారావాసముతో అయితే జీవితకాలం వరకు పొడిగించదగు కారావాసముతో శిక్షింపబడవలెను మరియు జరిమానా లేదా మరణదండనకు కూడా పాత్రుడు కావలెను. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | పోలీసు అధికారి లేదా పబ్లిక్ సేవకుడు లేదా సాయుధ బలగముల యొక్క సభ్యుడు లేదా జైలు రిమాండు హోమ్ లేదా కస్టడీ యొక్క ఇతర ప్రదేశములో లేదా మహిళల లేదా బాలల యొక్క సంస్థ సిబ్బందిపై నిర్వహణలో ఉన్న వ్యక్తిచే లేదా ఆసుపత్రి సిబ్బంది నిర్వహణలో ఉన్న వ్యక్తిచే నమ్మకము, ప్రాధికారముతో మానభంగము చేసిన వ్యక్తి లేదా మానభంగము చేయబడిన వ్యక్తికి దగ్గర బంధువుచే మానభంగము చేయబడినపుడు. | పది సంవత్సరములకు తక్కువగాని కఠిన కారావాస శిక్ష అయితే జీవితకాలానికి అంటే ఆ వ్యక్తి యొక్క మిగిలిన సహజ జీవితకాలానికి కారావాస శిక్ష మరియు జరిమానా లేదా మరణ దండనతో శిక్షింపబడదగి ఉండవలెను. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |
| | పదహారు సంవత్సరముల వయస్సులోపు మహిళపై మానభంగ అపరాధము చేసిన వ్యక్తులు | 20 సంవత్సరములకు తక్కువగాని కఠిన కారావాస శిక్ష అయితే జీవితకాలానికి అంటే ఆ వ్యక్తి యొక్క మిగిలిన సహజ జీవితకాలానికి కారావాస శిక్ష మరియు జరిమానాతో లేదా మరణదండనతో శిక్షింపబడదగి ఉండవలెను. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |
| 376డి | సామూహిక మానభంగము | 20 సంవత్సరములకు తక్కువగాని కఠిన కారావాస శిక్షతో అయితే జీవితకాలానికి అంటే ఆ వ్యక్తి యొక్క మిగిలిన సహజ జీవితకాలానికి కారావాస శిక్ష మరియు జరిమానాతో లేదా మరణ దండనతో శిక్షింపబడదగి ఉండవలెను. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |
| 376డిఎ | పదహారు సంవత్సరముల వయస్సులోపు మహిళపై సామూహిక మానభంగము. | జీవిత కాలానికి కారావాస శిక్ష అంటే ఆ వ్యక్తి యొక్క మిగిలిన సహజ జీవిత కాలానికి కారావాస శిక్ష మరియు జరిమానాతో లేదా మరణ దండనతో శిక్షింపబడదగి ఉండవలెను. | విచారణ యోగ్యమైనది | బెయిలు మంజూరు చేయబడదగనిది | సెషన్సు న్యాయస్థానము |

## ఉద్దేశాలు-కారణాలు

మహిళలపై నేరాలు ముఖ్యంగా లైంగిక నేరాలు అనేక రెట్లు పెరిగిపోయాయి. చట్టంలో మార్పులు చేసినప్పటికీ నేరస్తులు అమాయక మరియు నిస్సహాయ మహిళలు మరియు బాలలపై తమ అమానుష చర్యను కొనసాగిస్తూనే ఉన్నారు.

మహిళలపై లైంగిక నేరాలను సమర్థవంతంగా నియంత్రించడానికి గాను అట్టి కేసుల దర్యాప్తు మరియు విచారణను నిర్ణీతకాల పరిధిలోగా పూర్తిచేయవలసిన అవసరమున్నది. ఇది మహిళలు మరియు బాలలపై అట్టి అమానుష నేరాలను చేయుట నుండి నేరస్తులను నివారిస్తుంది. మరణ దండనతోపాటు కఠినమైన శిక్షను విధించవలసిన అవసరం ఉన్నది.

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అట్టి అమానుష కృత్యం జరిగింది. ఆ సంఘటనలో "దిశ" అనే మహిళ అమానుషమైన సామూహిక మానభంగమునకు గురిచేయబడి చంపివేయబడింది. ఈ పరిస్థితులలో ప్రస్తుతమున్న చట్టములు అంటే క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 మరియు భారత శిక్షాస్మృతి, 1860లకు తక్షణమే సవరణ చేయవలసిన అవసరమున్నది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరణదండన విధించదగు నిబంధనలతో అట్టి కేసులను త్వరితగతిన దర్యాప్తుచేసి విచారించవలసిన అవసరమున్నదని భావించింది మరియు ఈ విషయంలో క్రిమినల్ శాసనాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది.

తదనుసారంగా, పై చట్టాలలోని కొన్ని పరిచ్ఛేదాలను తగు రీతిగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుపరచడానికి ఉద్దేశిస్తున్నది.

**మేకతోటి సుచరిత,**

హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(3), అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

**మేకతోటి సుచరిత,**
హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ దిశ చట్టము-క్రిమినల్ శాసనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

**మేకతోటి సుచరిత,**
హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.